క్లుప్తంగా

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కోదాడరూరల్ : కోదాడ మండల పరిషత్ సర్వ సభ్య సమావేశాన్ని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీ, సర్పంచ్‌లతో పాటు అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కార్యకర్తలకు అండగా జనసేన

నడిగూడెం : కార్యకర్తలకు అండగా జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ వేమూరి శంకర్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని రామాపురానికి చెందిన జనసేన కార్యకర్త తుమ్మల ధనమ్మ(55) ఇటీవల రోడ్డు ప్రమాదంతో మృతి చెందారు. దీంతో ఆదివారం ఆమె కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ నుంచి ప్రమాదబీమా కింద మంజూరైన రూ.5లక్షల చెక్కును మృతురాలు కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద అధ్యక్షుడు రాజలింగం, ప్రశాంత్, సురేష్, మనోజ్, పాల్గొన్నారు.

పండ్ల వ్యాపారస్తుల నూతన కార్యవర్గం ఎన్నిక

కోదాడ : పట్టణంలోని పండ్ల వ్యాపారస్తుల నూతన కార్యవర్గాన్ని ఆదివారం కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వమించిన సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా షేక్ బషీర్, అధ్యక్షుడిగా మాజీ కౌన్సిలర్ షమ్మి, గౌరవ సలహాదారులుగా సీహెచ్ కొండల్‌రెడ్డి, షేక్ ఖాజాబాయ్‌లను ఎన్నుకున్నారు. త్వరలోనే పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. వ్యాపారుస్తులు ఐక్యంగా ఉండాలని, సమస్యలు వచ్చినపుడు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిలాని, ఇస్మాయిల్, సలీమా, ఇమామ్‌సాహెబ్,, నాగుల్, ఎల్లయ్య, సోందు, నరసింహారావు, శ్రీను పాల్గొన్నారు.

తాగునీటిని విడుదల చేయాలి

నడిగూడెం : తాగు నీటి అవసరాల కోసం సాగర్ నీటిని విడుదల చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు అనంతుల కృష్ణయ్య, షేక్ లతీఫ్‌బాబు, మల్లెల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్యశిబిరంలో పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని టౌన్‌హాల్లో ఆదివారం కార్మిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లేబర్ కార్డు కలిగిన భవన నిర్మాణ, అసంఘటిత రంగా కార్మికులకు వైద్య సిబ్బంది జెళ్ల తారక్, శ్రీనివాస్, రాకేష్ ఉచితంగా వైద్య వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

హుజూర్‌నగర్ : వివాహిత అదృశ్యమైంది. ఈ ఘటన హుజూర్‌నగర్‌లో ఆదివారం వెలుగులోకి వచ్చింది. హుజూర్‌నగర్‌కు చెందిన బానోతు యాకు ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. యాకుకు భార్య మల్లిక, 16నెలల కుమారుడు ఉన్నాడు. రోజు మాదిరిగానే శనివారం రాత్రి యాకు తన ఇంట్లో భార్య కుమారుడితో కలిసి పడుకున్నాడు. ఆదివారం తెల్లవారుజామున నిద్ర లేచి చూసేసరికి భార్య మల్లిక కనిపించలేదు. ఇంట్లో లేనందున చుట్టు పక్కల వెదికినా ఆచూకీ తెలియలేదు. దీంతో యాకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జహంగీర్ తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



రంగా థియేటర్‌లో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సభ్యులు

కోదాడఅర్బన్ : కోదాడ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అసోసియేషన్ నుంచి వచ్చిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను పట్టణంలోని రంగా థియేటర్‌లో ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏపూరి సత్యరాజు, రంగా థియేటర్ మేనేజర్ రేపాల వెంకటబ్రహ్మాజీ, నెల్లూరి రామ్మోహన్ రావు, బండ్ల దాసు, నవీన్, ప్రవీణ్, గోవర్ధన్, బాబు, సాయికిరణ్, వంకటేశ్, భరత్, మోష, కిష, నరేష్ పాల్గొన్నారు.

సౌకర్యాలు ప్రశ్నార్థకమేనా..

- డబుల్ బెడ్ రూం ఇళ్ల కాలనీల్లో మౌలిక వసతులు కరువు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- చెన్నకేశ్వాపురంలో పిల్లర్ల దశలోనే నిలిచిన ఇళ్ల నిర్మాణం



సిరిపురంలో మౌలిక వసతులు కల్పించని డబుల్ బెడ్ రూం ఇళ్ల కాలనీ



చెన్నకేశ్వాపురంలో పిల్లర్ల దశలో నిలిచిన ఇళ్ల నిర్మాణ పనులు

నడిగూడెం : మండలంలోని పలు గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. ఇళ్లు లేని పేదలకు పంపిణీ చేయాలనే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇళ్ల నిర్మాణం చేపట్టింది. కానీ ఆ ప్రభుత్వం ఉన్నప్పుడు పలు కారణాలతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఈలోపు ప్రభుత్వం మారింది.

పిల్లర్ల దశలో నిలిచిన పనులు

చెన్నకేశ్వాపురంలో మూడు సంవత్సరాల కిందట గత ప్రభుత్వం 20 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించింది. కానీ పనులు పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయి. దీంతో సొంతింటి కోసం ఎదురుచూస్తున్న ఇళ్లు లేని ఆ గ్రామ పేదల ఆశలు అడియాశలు అయ్యాయి.

సిరిపురంలో వసతులు కరువు

సిరిపురంలో గత ప్రభుత్వం 40 ఇళ్లు నిర్మించింది. కానీ సీసీ రహదారులు, డ్రెయినేజీ, విద్యుత్ సౌకర్యం, తాగునీటి తదితర సౌకర్యాలు కల్పించలేదు. అయినా అధికారులు ఆర్భాటంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లు పంపిణీ చేశారు. దీంతో కనీస వసతులు లేక నాలుగైదు కుటుంబాలు మాత్రమే అందులో నివాసం ఉంటున్నారు. వీరు సమస్యలతో సతమతం అవుతున్నారు.

కాగితరామచంద్రాపురంలో ఇలా..

కాగితరామచంద్రాపురంలో 50 డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించారు. లబ్ధిదారులను కూడా ఎంపిక చేసి ఇళ్లు పంపిణీ చేశారు. కానీ సీసీ రహదారులు, డ్రెయినేజీ, విద్యుత్ వంటి కనీస వసతులు కల్పించలేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతూ ఆ కాలనీలో నివాసం ఉంటున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం

సిరిపురంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల కాలనీలో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం రహదారులు, డ్రెయినేజీ, తాగు నీరు, తదితర వసతులు కల్పించలేదు. అయినా ఆ ఇళ్లలోనే నివాసం ఉంటున్నాం.

– ఆత్కూరి గుర్వయ్య, సిరిపురం

అధికారులు స్పందించాలి



మా గ్రామంలో 20 డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించారు. కానీ పనులు పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయి. దీంతో పేదలకు నిరాశే మిగిలింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులు చేపడితే బాగుంటుంది.

– తుమ్మ సుబ్బారావు, చెన్నకేశ్వాపురం

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



ఎంపికలో పాల్గొన్న కబడ్డీ టీం బాలికలు, నిర్వాహకులు

హుజూర్‌నగర్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఈ నెల11 నుంచి 14 వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి 20ఏళ్ల లోపు యువతీ యువకుల కబడ్డీ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపికను ఆదివారం హుజూర్‌నగర్‌లో నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బెల్లంకొండ రామచంద్ర గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ నిజాముద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు బెల్లంకొండ రామచంద్ర గౌడ్ మాట్లాడుతూ ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలనుంచి నుంచి దాదాపు 150 మంది క్రీడాకారులు ఈ ఎంపిక పోటీలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు షేక్ లాల్ మదార్, షేక్ ఇమామ్, గడ్డం వెంకటేశ్వర్లు, జాతీయ కబడ్డీ క్రీడాకారులు దేవరం రవీందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు కస్తాల సునీల్ కుమార్, రాములు, మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదగిరి, మస్తాన్, గోవింద్, అంజిరెడ్డి, చిరంజీవి, ఆలీ, ఎండీ రఫీ, పీఈటీలు క్రీడాకారులు పాల్గొన్నారు.

విగ్రహాల భద్రతకు రెయిలింగ్ ఏర్పాటు

మునగాల : మండల పరిధిలోని రేపాలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మాజీ ఉప ప్రధాని బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాల చుట్టూ అదే గ్రామానికి చెందిన బెజవాడ నాగమణి సీతారాములు దంపతులు రూ.30 వేల వ్యయంతో స్టీలు రెయిలింగ్ ఏర్పాటు చేశారు. దీంతో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో దాతను అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అభినందించారు.



అంబేడ్కర్, బాబుజగ్జీవన్‌రాం విగ్రహాల చుట్టూ రెయిలింగ్ ఏర్పాటు చేసిన దాతలు

ఘనంగా జెండా పండుగ



వీరబ్రహ్మేంద్రస్వామి జెండా పూజలో పాల్గొన్న ఎంపీటీసీ గోపిరెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జెండా పండుగను విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. త్వరలో నూతనంగా నిర్మించనున్న శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నిర్మాణం ద్విగ్విజయంగా పూర్తికావాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, శంభిరెడ్డి, విశ్వబ్రాహ్మణులు శంభయ్య, వెంకటాచారీ, బాబు, పిచ్చయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పగలపత్తు మంజలి ఉత్సవం



హుజూర్‌నగర్‌రూరల్ : పగలపత్తు మంజలి ఉత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరగడ్డలో ఉన్న శ్రీశాల్మలీకంద ఆదివరహా లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో పగలపత్తు మంజలి ఉత్సవ కార్యక్రమాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో తెల్లవారుజామున 5గంటలకు సుప్రభాతసేవ, ఆరాధన, అష్టోత్తర శతమావళి శ్రీగోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తికి పంచామృతాలతో అభిషేకం, సహస్రనామ ఫల పుష్పార్చన, గోత్రనామార్చన, ఆరగింపు, మంగళాశాసనం, 21 పాశుర ఉచ్చరణ, తీర్థప్రగోష్టి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం దాతలు కొల్లు సుబ్రమణ్యం–ఉషాహైమావతి దంపతుల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సైదులు, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, మంత్రిప్రగడ వంశీశరత్–నాగసుష్మ, అర్చకులు హరిష్‌కుమార్‌చార్యులు, దర్మకర్త సురభి కుషల్, యరగాని రామస్వామి, రాగం లింగయ్య, గురవయ్య పాల్గొన్నారు.

వైభవంగా లక్ష తులసీ అర్చన

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం లక్ష తులకసీ పూజ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రాతకాలంలో కష్ణ, గోదా, రామానుజ అష్టోత్తరాలను అర్చకులు పటించగా, మహిళలు తిరుప్పావైని శ్రావ్యంగా గానం చేశారు. తొలుత లక్ష తులసీని మహిళలు, భక్తులు దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణం చేశారు. కార్యక్రమాలలో ఆలయ అర్చకులు, ధర్మకర్తలు, పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం



కోదాడ అర్బన్ : అన్నదాన దాతలను సన్మానిస్తున్న మాలధారులు

కోదాడఅర్బన్ : పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో మాలధారులకు దాతల సహకారంతో ఆదివారం అన్నదానం నిర్వహించినట్లు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు రేపాల ప్రసాదరావు, చల్లా రామ్మూర్తిలు తెలిపారు. మున్సిపాలిటీకి చెందిన శానిటర్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి ఆయన భార్య విజయలక్ష్మీలు ఆదివారం అన్నదాన కార్యక్రమానికి సహకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆ దంపతులను ఆలయ కమిటీ, శాలువా, జ్ఞాపికతో సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాఅన్వేష్, లక్ష్మీరాజేశ్వరి, మణిమహర్షి, వామచంద్రిక, గురుస్వామి రామనాథం పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్‌లో గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి సీతారామరాజు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబర్ మంద వెంకటేవ్వర్లు అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 250మంది మాలధారులు పాల్గొన్నారు. ఈ కార్యమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాసునాయుడు, బర్మావత్ సీతారాంసింగ్, గడ్డం సూర్యారెడ్డి, రంగారావు, నాగరాజు తదితరులు ఉన్నారు.

హమాలీలను ప్రభుత్వం ఆదుకోవాలి



మట్టయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రోషపతి, తదితరులు

మఠంపల్లి : ప్రభుత్వం బజారు హమాలీలను, వారి కుటుంబాలను ఆదుకోవాలని టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతలరోషపతి కోరారు. ఆదివారం ఆయన మండల కేంద్రమైన మఠంపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన స్థానిక హమాలీ కార్మికుడు చాగంటి మట్టయ్య చిత్రపటం వద్ద పూలమాలలతో నివాళులర్పించి మృతుడి భార్య నాగమణికి యూనియన్ తరుపున రూ.7వేలు ఆర్థిక సాయంగా అందజేసి మాట్లాడారు. బజారు హమాలీలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలివ్వాలని అదేవిధంగా మృతుడి కటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు మైపాల్, నాయకులు సాంబయ్య,గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ నమోదు పకడ్బందీగా చేయాలి

మునగాల : ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పకడ్బందీగా చేయాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం మునగాల మండల కేంద్రంలోని తహసీల్దారు, మండల పరిషత్ కార్యాలయాలలో ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించిన అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడారు. ఆయన వెంట తహసీల్దారు ఆంజనేయులు, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఆర్ఐ.రాధారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ముమ్మరంగా దరఖాస్తుల డేటా ఎంట్రీ

మఠంపల్లి : మండలంలో ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీలను ముమ్మరంగా చేపడుతున్నట్లు ఎంపీడీఓ జానకీరాములు తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక మండల పరిషత్‌లో డేటా ఎంట్రీలను పరిశీలించి మాట్లాడారు. మండలంలోని 29గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజల నుండి 14,065 దరఖాస్తులు వివిధ పథకాలకు, అదేవిధంగా జనరల్‌గా 1978 దరఖాస్తులు మొత్తం 16, 043 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. రెండు రోజుల నుంచి తహసీల్దార్, ఎంపీడీఓలు పర్యవేక్షకులుగా 14మంది కంప్యూటర్ ఆపరేటర్లతో సుమారు 4వేల దరఖాస్తుల డేటా ఎంట్రీ చేయించినట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీఓ ఆంజనేయులు, నాగాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సర్పంచ్‌లు కాంగ్రెస్‌లో చేరిక



మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న సర్పంచ్‌లు

మఠంపల్లి : మండలంలోని కృష్ణాతండా, భీమ్లాతండా గ్రామ పంచాతీల సర్పంచ్‌లు రామారావు నాయక్, విజయారవినాయక్‌లు ఆదివారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర పౌరసరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో ఆదివారం చేరారు. వారికి మంత్రి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌లో వారికి సముచిత స్థానం దక్కుతుందని మంత్రి తెలిపారు.

ఐక్య ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం



జిల్లా విస్తృత స్థాయి సమావేశాలకు తరలివెళ్తున్న ఆ సంఘం ప్రతినిధులు

కోదాడఅర్బన్ : ఐక్య ఉద్యమాలతోనే ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారమవుతాయని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్ నాగేశ్వరరావులు అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఆ సంఘం జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశానికి తరలివెళ్లారు. అంతకముందు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సదస్సులో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తీర్మానాలు చేసి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా పాఠశాలలో పారిశుధ్య కార్మికుల నియామకం, సీపీఎస్ రద్దు, బదిలీలు, పదోన్నతులు, ఖాళీ పోస్టుల భర్తీ, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన వంటి అంశాలపై కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడిట్‌కమిటీ సభ్యులు టీపీ జనార్ధన్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చందా శ్రీనివాసరావు, డివిజన్‌లో ఐలదు మండలదాల బాధ్యులు పాల్గొన్నారు.

ఉచిత ట్యూషన్ కేంద్రాలు ప్రారంభం



ట్యూషన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మస్తాన్

చిలుకూరు : మండలంలోని బేతవోలులో విశ్వమానవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచితంగా ఏర్పాటు చేసిన ట్యూషన్ కేంద్రానలు ఆదివారం సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మస్తాన్‌రావు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు అంకిత భావం, క్రమశిక్షణ, పర్యావరణంపై గౌరవం కలిగి ఉండాలని సూచించారు. పేద విద్యార్థులకు చేయూతనందించడమే సంక్షేమ సంఘం ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత ట్యూషన్ కేంద్రం పేద విద్యార్థులు ఉయోగించుకోవాలని కోరారు. గ్రామంలో విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ కేంద్రం ఏర్పాటు చేయడాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు విశ్రాంతి అధ్యాపకులు రావిరాల కాంతయ్య, బేతవోలు పీఎస్ పాఠశాల హెచ్ఎం రామనర్సయ్య, ట్యూషన్ ఉపాధ్యాయులు సుమతి, విజయలక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ



జానకీనగర్‌లో అయోధ్య అక్షింతలను పంపిణీ చేస్తున్న గ్రామస్తులు



నేరేడుచర్ల : 5వ వార్డులో అయోధ్య రామాలయ అక్షింతలు ఊరేగిస్తున్న భక్తులు

చిలుకూరు : మండలంలోని జానకీనగర్‌లో శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో గ్రామాలకు పంపిన యాగఫలం అక్షింతలను ఆదివారం గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీ నాయక్, మాజీ సర్పంచ్ నెల్లూరి భమరాచారీ, భట్టు చైతన్య, భట్టు ఠాగూర్, బానావత్ గౌతమ్, భరత్, కోటేష్, పవన్, నాగార్జున్, అఖిల్, భట్టు శైలజ, నరసమ్మ, దుర్గ, భార్గవ్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : అయోధ్య రామాలయంలో పూజలను చేసిన అక్షింతలను ఆదివారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని ఐదో వార్డులో రామ భక్తులు అక్షింతలను ఊరేగించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి అక్షింతలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు లక్ష్మీనారాయణ, కాల్వ సైదులు, కృష్ణయ్య, రాఘవారెడ్డి తదితరులున్నారు.

సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టుల లక్ష్యం



దొడ్డా నారాయణరావును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

చిలుకూరు : ప్రజా సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టుల లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే జూలకంగి రంగారెడ్డి అన్నారు. ఆదివారం చిలుకూరులో సీపీఐ సీనియర్ నాయకుడు దొడ్డా నారాయణరావును ఆయన పరామర్శించి మాట్లాడారు. కమ్యూనిస్టులు వారి జీవిత కాలం ఎలాంటి పదవులు ఉన్నా లేకున్నా సాధారణ జీవితం గడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్‌రెడ్డి, రవి నాయక్, మండల కార్యదర్శి నాగటి చిన రాములు, వినోద్ నాయక్, సీపీఐ సీనియర్ నాయకులు దొడ్డా వెంకటయ్య పాల్గొన్నారు.

మోత్కూరు వెంకటేశ్వర్లు కుటుంబానికి పరామర్శ

గరిడేపల్లి : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు మోత్కూర్ వెంకటేశ్వర్లు కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి నేడు మన మధ్య లేకపోవడం విచారకరమన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్, రవినాయక్, వినోద్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ముగ్గుల పోటీ

కోదాడ : పట్టణ పరిధిలోని శ్రీమన్నారాయణ కాలనీలో జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ ఫౌండేషన నిర్వాహకులు నరేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి మూడు గంటల వరకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల మహిళలు 12గంటల వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ముగ్గులకు కావాలసిన రంగులు మహిళలు తెచ్చుకోవాలని ఆయన కోరారు. ఈ పోటీలను కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రారంభించి సాయంత్రం బహుమతి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

రోడ్లు బాగున్నా.. బస్సులు నడవట్లే !

- ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు
- 29 పంచాయతీలు ఉంటే ఆరు గ్రామాలకు కూడా రావట్లే
- ఆర్టీసీ స్పందించి బస్సులను నడపాలని వేడుకోలు



హనుమంతులగూడెం రోడ్డు

మఠంపల్లి : మండలంలో అన్ని గ్రామాలు, గిరిజన తండాలకు రహదారులు సక్రమంగా ఉన్నా ఆర్టీసీ బస్సులు రావడం లేదు. మఠంపల్లి మండలంలో 29 గ్రామ పంచాయతీలు, 42 ఆవాస గ్రామాలుండా పట్టుమని ఆరు గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సులు నడపడం లేదు. కోదాడ, మిర్యాలగూడ డిపోల నుండి గతంలో పలు గ్రామాలు ముఖ్యంగా రద్దీగా ఉండే యాతవాకిళ్ల, హనుమంతులగూడెం, భీల్యానాయక్‌తండా, రామచంద్రాపురంతండా, రఘునాథపాలెంలకు బస్సులు నడిపారు. కానీ ప్రస్తుతం మట్టపల్లికి మాత్రమే బస్సును నడుపుతున్నారు. హుజూర్‌నగర్ నుంచి అమరవరం, యాతవాకిళ్ల మీదుగా హనుమంతులగూడెంకు బస్సును నడపాలని ప్రయాణికులు కోరుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. హనుమంతుల గూడెంకు మండల కేంద్రానికి సుమారు 15కిలోమీటర్ల దూరం ఉండటం బస్సులేకపోవడంతో హుజూర్‌నగర్ చేరుకుని అటునుండి మఠంపల్లి మండల కేంద్రంలోని కార్యాలయాలకు, పోలీస్ స్టేషన్‌కు, పీహెచ్‌సీకి తాహసీల్దార్ ఎంపీడీఓ కార్యాలయాలకు వెళ్లాల్లంటే సుమారు 30కిలో మీటర్లదూరం ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

బస్సులు నడపాలి



మండల కేంద్రానికి సుమారు 15 కిలో మీటర్ల దూరం ఉండటం హనుమంతుల గూడెం నుండి ఎటు వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. హుజూర్‌నగర్ వయా మఠంపల్లి నుంచి గానీ, వయా అమరవరం నుంచి గానీ బస్సులు నడపాలి.

– సాముల ఆదినారాయణరెడ్డి, హనుమంతులగూడెం

ఇబ్బందులు పడుతున్నాం



మండల కేంద్రానికి వెళ్లాలంటే ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందుల పడుతున్నారు. మండల కేంద్రంలోనే ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్, పీహెచ్‌సీతో పాటు పీఏసీఎస్‌కూడా మఠంపల్లిలోనే ఉంది. దీంతో ఏ పనికైనా మఠంపల్లికి వెళ్లాల్సిందే. కోదాడ డిపో నుంచి హనుమంతులగూడెంకు మండల కేంద్రానికి వెళ్లేలా బస్సులు నడపాలి

– బొరెడ్డి నరసింహారెడ్డి, హనుమంతులగూడెం